

సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 28 | జూన్ | 2024 | పేజీలు : 10


## ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

మంత్రులు కొండా సురేఖ, సీతక్క



8 లో

# రేపు సీఎం రేవంత్ రెడ్డి రాక



వరంగల్, హనుమకొండలో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి

అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవాలు పాల్గొనున్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క

హైదరాబాద్ నుండి నేరుగా వరంగల్ టెక్స్ టైల్ పార్క్‌కు చేరుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి

సీఎం పర్యటన నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క

మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

2 లో



## రైళ్ల రాకపోకల సులభతరం చేయడమే లక్ష్యం

జియం అరుణ్ కుమార్

కాజీపేట బైపాస్ లైన్, అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జిఎం

21 కిలోమీటర్లు,125 కోట్లతో అభివృద్ధి

2 లో



## స్కూల్ బస్సును ఢీ కొట్టిన కారు

పరకాల - హుజూరాబాద్ హైవేపై ప్రమాదం

స్కూల్ బస్సులో 30 మంది పిల్లలు

అందులో ముగ్గురికి స్వల్ప గాయాలు

కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు

108 ద్వారా ఎంజిఎం తరలింపు



2 లో

## వరంగల్ సమగ్రాభివృద్ధికి

# ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



7 లో

# రహస్యంగా సర్వసభ్య సమావేశం

## మీడియాకు సమాచారం ఇవ్వని అధికారులు




భూపాలపల్లి జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య:మహాదేవపూర్ మండల సర్వసభ్య సమావేశం రహస్యంగా మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహించారు. ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వ అధికారులు నిర్వహించే సమావేశానికి మీడియాకు సమాచారం అందించడం ఆనవాయితీగా వస్తుంది కానీ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన చివరి సర్వసభ్య సమావేశానికి మీడియాకు సమాచారం ఇవ్వకుండా నిర్వహించడంపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. గత మూడు రోజులుగా మండల పరిషత్ అధికారి సెలవులో ఉండడంతో సంబంధిత అధికారికి మీడియాకు సమాచారం ఇవ్వాలని ఎంపీడీవో ఆదేశించారని ఎంపీడీవో సూర్య దినపత్రికకు తెలిపారు. కానీ సంబంధిత అధికారి ఎంపీడీవో ఆదేశాలను బేఖాతరు చేస్తూ మీడియాకు సమాచారం ఇవ్వలేదు. అభివృద్ధి కార్యక్రమాల తీర్మానాలపై సభ్యులు అభ్యంతరాలు చేసినట్లు,ఇప్పుడు వరకు నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు ఖర్చు మిగులు బడ్జెట్ పై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు అధికారులు క్లారిటీ ఇవ్వకపోవడంతో సభ్యులు అంబేద్కర్ పార్క్, ఆర్చి గేటు తోపాటు పలు తీర్మానాలను నిరాకరించినట్లు ఎంపీటీసీ లు మంచినీళ్ల దుర్గయ్య, ఆకుతోట సుధాకర్ తెలిపారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో దివంగతనేత ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ శ్రీపదరావు విగ్రహ ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య ప్రతిపాదించడంతో సభ్యులందరూ అంగీకరించి తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. ఏది ఏమైనా ఈ సమావేశం రహస్యంగా నిర్వహించడం, మీడియాకు సమాచారం ఇవ్వకపోవడం పట్ల అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కలెక్టర్ రాహుల్ శర్మ దీనిపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి ?

# రేపు సీఎం రేవంత్ రెడ్డి రాక

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ జిల్లా, జూన్ 27: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వరంగల్, హనుమకొండలో పర్యటించనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత అధికారంగా సీఎం హోదాలో తొలి సారిగా సీఎం రేవం త్ రెడ్డి జిల్లాకు వస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ నుండి నేరుగా హెలికాప్టర్ ద్వారా మెగా టెక్స్టైల్ పార్క్ కు చేరుకుంటారు. టెక్స్టైల్ పార్కులో ఫోటో ఎగ్జిబిషన్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలిస్తారు. పార్క్ సందర్శన అనంతరం పూర్వ సెంట్రల్ జైల్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటి ఆసుప త్రిని పరి శీలి స్తారు . సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణ పనులపై అధికారులతో సీఎం సమీక్షిస్తారు. అనంతరం హనుమకొండ ఐడిఓసి కార్యాలయంలో జరి గే వన మహోత్సవంలో పాల్గొంటారు. అనంతరం అభివృద్ధిపై మంత్రులు ప్ర జా ప్రతినిధులు , కలెక్టర్లు, ఉన్నతాధి కారులతో అభివృద్ధి పనుల పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షిస్తారు. స్మార్ట్ సిటి ప్రాజెక్ట్ , భూగర్భ డ్రైనేజి, రింగ్ రోడ్డు మామునూరు ఎయిర్ పోర్ట్, కాళోజి కళా క్షేత్రం తదితర అంశాల పై చర్చిస్తారు.

మెగా టెక్స్టైల్ పార్క్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి నేడు అనగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ను సందర్శిస్తున్నా రు. ఈ నేపథ్యంలో గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌ను సందర్శించారు. అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. పరిశ్రమలు,పార్క్‌కు కేటాయిం చిన భూముల వివరాలతో కూడిన మ్యాప్‌తో పాటు హెలిప్యాడ్‌ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టెక్స్టైల్ పార్క్‌కు శనివారం వస్తున్న సందర్భంగా టిఎస్ఐఐసి అధికారులు పూర్తి సమాచారం తో సిద్ధంగా ఉండాలని సూచిం చారు. టెక్స్టైల్ పార్కులో మౌలిక వసతుల కల్పన పై టిఎస్ఐఐసి అధికా రులతో సమీక్ష నిర్వహిస్తారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# స్కూల్ బస్సును ఢీ కొట్టిన కారు



కమలాపూర్ జూన్ 27 మేజర్ న్యూస్ : పరకాల – హుజురాబాద్ ప్రధాన రహదారిపై కమలాపూర్ మండల కేంద్రం ఉమామహేశ్వరి ఫంక్షన్ హాల్ ఎదురుగా మూల మలుపు వద్ద ఏకశిలా స్కూల్ బస్సు మూల తిరుగుతుండగా ఎదురుగా వచ్చిన కారు స్కూల్ బస్సును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. స్కూల్ బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. స్కూల్ బస్సులో ఉన్న విద్యార్థులకు ముగ్గురికి స్వల్ప గాయాలు మినహా మిగతా అందరూ సురక్షితంగా బయటపడ్డారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైళ్ల రాకపోకల సులభతరం చేయడమే లక్ష్యం

కాజీపేట,జూన్ 27,మేజర్ న్యూస్: 125 కోట్ల పైగా అంచనా వ్యయంతో 21.4 రూట్ కిలో మీటర్ల కాజీపేట బైపాస్లైన్ పనులు, కాజీపేట,వరంగల్ స్టేషన్ల అభివృద్ధి పనుల పురోగతిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ బుధవారం అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశాడు. కాజీపేట,వరంగల్ స్టేషన్ లను తనిఖీ చేసిన అనంతరం జిఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూదక్షిణ మధ్య రైల్వే జోన్ లో రైళ్ల రాకపోకలను సులభతరం చేయడానికి ప్లాన్ చేసిన ప్రధాన బైపాస్ లైన్లలో కాజీపేట బైపాస్ లైన్ ఒకటని,ఈ సెక్షన్ లో సంవత్సరాల తరబడిగా రైళ్ల రాకపోకలలో స్థిరమైన వృద్ధి నమోదు చేసుకొందని, తద్వారా ఈ సెక్షన్ పై విపరీతమైన ఒత్తిడి నెలకొందని తెలిపారు.రైలు కదలికలను మరింతగా సులభతరం చేయడానికి,రైలు కదలికల సామర్థ్యాన్ని పెంచడానికి బైపాస్ లైన్ చేపట్టబడిందని,125 కోట్ల రూపాయలకు పైగా అంచనా వ్యయంతో 21.47 రూట్ కిలోమీటర్ల నిడివితో బైపాస్ లైన్ను నిర్మిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రైలు కింద రైలు (ఆర్.యూ.ఆర్),3 ప్రధాన వంతెనలు,31 చిన్న వంతెనల నిర్మాణం ఉంటుందని అన్నారు. ఇది పూర్తయితే అన్ని వైపులా రైలు కదలికలను సులభతరం చేస్తుందని ముఖ్యంగా హసన్పర్తి రోడ్ –వరంగల్ ,హసన్పర్తి రోడ్ – కాజీపేట స్టేషన్ల మధ్య రైళ్ల కదలికలను





సులభతరం చేస్తుందని,ఈ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించేందుకు అన్ని శాఖలలో(నిర్మాణం,ఓవర్హెడ్ పరికరాలు,సిగ్నల్ టెలికమ్యూనికేషన్ పనులు మొదలైనవి) డివిజనల్, హెడ్క్వార్టర్స్ బృందంతో విస్తృతంగా సమీక్షించామన్నారు. అంతకుముందు జియం సికింద్రాబాద్ నుండి కాజీపేట సెక్షన్ వరకు గల రైలు మార్గాన్ని లోకో క్యాబిన్లో ప్రయాణిస్తూ మార్గ మధ్యంలో గల ట్రాక్, వంతెనలు,సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన భద్రతా అంశాలను పరిశీలించారు.రైలు నడుస్తున్నప్పుడు లోకో క్యాబిన్లో గల లోకో డ్రైవరు ఇతర సిబ్బంది



నిర్వహిస్తున్న విధులతీరును,వారు పాటిస్తున్న అప్రమత్తతను ఆయన పరిశీలించారు.లోకో క్యాబిన్లో అందుబాటులో ఉన్న భద్రతకు సంబంధించిన లిటరేచర్,అత్యవసర పరికరాల లభ్యతను తనిఖీ చేశారు.విధి నిర్వహణలో ఉన్న అసిస్టెంట్ డ్రైవరు, డ్రైవరుతో సంభాషించి తాజా భద్రతా సర్క్యులర్లపై వారికున్న పరిజ్ఞానాన్ని అడిగి తెలుసుకున్నారు . తదుపరి, జనరల్ మేనేజర్ కాజీపేట మరియు వరంగల్ రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి పనులను పరిశీలించారు.రైలు ప్రయాణికుల సౌలభ్యతకై నిర్ణీత గడువులోగా పనులను పూర్తిచేసి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాజీపేట స్టేషన్లోని క్రూ బుకింగ్ లాబీ, రన్నింగ్ రూమ్ను పరిశీలించి లోకో రన్నింగ్ సిబ్బంది, గార్డులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. సౌకర్యాలను మరింత మెరుగుపరచడం కోసం వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ మేనేజర్ భరత్ కుమార్ మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నూతన కూరగాయల మార్కెట్‌కి మోక్షం ఎప్పుడో




మహబూబాబాద్, రూరల్, జూన్ 27,మేజర్ న్యూస్ (సూర్య): కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించుకున్న ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ మరియు చికెన్ మార్కెట్ భవనం వృథాగా మిగిలిపోయింది. మందుబాబులకు అడ్డగా మారిపోయిన మార్కెట్అటు ఆటోలకు మరియు బండ్ల కి పార్కింగ్ గా మారిపోయిన మార్కెట్ మహబూబాబాద్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ సిద్ధమై ఏడాది పూర్తయింది. కోట్ల రూపాయలతో వ్యయంతో మహబూబాబాద్ మున్సిపల్ నిధుల ద్వారా





సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మించారు.ఈ కూరగాయల మార్కెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనే చెప్పాలి.ఈ మార్కెట్ ను గతంలో మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రారంభించిన విషయం మనందరికీ తెలిసిందే.సూపర్ మార్కెట్ ను తలదన్నే విధంగా ఈ వెజిటేబుల్ మార్కెట్ కనువిందు చేస్తూ..అందరి దృష్టిని ఆకర్షిస్తోంది రైతులు,చిరు కూరగాయ వ్యాపారులు ఎండ,వాన,చలి తేడా లేకుండా దుమ్ములో ధూళితో ఇబ్బందులు పడుతున్నారు. వారి కోసం కోట్ల రూపాయల ప్రజా ధనం వేచ్చించి కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టారు.రోడ్లకు ఇరువైపులా కూరగాయలు అమ్ముతూరైతులు,కూరగాయల వ్యాపారులు ఇబ్బందులకు గురవుతున్నారు.రైతుల,కూరగాయల చిరు వ్యాపారులు కోసం నిర్మించిన వెజిటేబుల్ మార్కెట్ ప్రారంభమైన కూడా వినియోగంలోకి రాకపోవడానికి కారణాలు తెలియాల్సి ఉంది. దీన్ని త్వరగా వినియోగంలోకి తేవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.












## నేడు మెగా టెక్స్‌టైల్ పార్కు సందర్శించనున్న సీఎం

### ఏర్పాట్లను పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య ): నేడు సీఎం రేవంత్రెడ్డి వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును సందర్శిస్తారని,పార్కో ఏర్పాటైన పరిశ్రమలు, మౌలికవసతుల కల్పనపై టీఎస్ఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు.ఈనెల 28 శుక్రవారం రోజున సీఎం రేవంత్రెడ్డి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును సందర్శించనున్న నేపథ్యంలో గురువారం





గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును గురువారం అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.పరిశ్రమలు,పార్కుకు కేటాయించిన భూముల వివరాలతో కూడిన మ్యాప్తో పాటు హెలిప్యాడ్ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టెక్స్టైల్ పార్క్ సందర్శనకు శుక్రవారం వస్తున్న సందర్భంగా టీఎస్ఐఐసీ అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

## పారిశుధ్య పనులు ప్రారంభం



గీసుగొండ జూన్27 మేజర్ న్యూస్ (సూర్య) నేడు సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ నగరానికి ,గీసుగొండ సంగెం పరిధిలో ఉన్న కాకతీయ మెగా టెక్స్ట్ టైల్ పార్క్ కు రానున్న నేపథ్యంలో మండలకేంద్రంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామ పంచాయతీ సిబ్బంది తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, చెత్త ను తొలగించి శుభ్రం చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నూనె వేణు ప్రసాద్, ఊరుకొండ యాదలక్ష్మి, ఆకుల దినేష్, గూడూరు చిత్తరంజన్, అడప మహేష్ ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్లతో రైతులకు అపార నష్టం

### వెంటనే చర్య తీసుకోవాలంటున్న బాధితులు



నెల్లికుదురు జూన్ 27 మేజర్ న్యూస్(సూర్య) ఇసుక ట్రాక్టర్లు వ్యవసాయ పొలాలపై తిరగడంతోరైతులకు అపారనష్టం వాటిల్లుతుందని బాధితుడు పులి వెంకన్న అన్నారు.గురువారం బాధితులుమాట్లాడుతూ మండల కేంద్రంశివారులో ఉన్న ఆకేరువాగు సమీపంలోపులి వెంకన్న,నాయిని వెంకట్ రెడ్డి,కోళ సోమయ్య,నిమ్మకాయల రాంబాబులకుచెందిన వ్యవసాయ భూమిలోఇసుక ట్రాక్టర్లు తిరగడంతో సుమారు 15 వేల నష్టం వాటిల్లిందని,బ్రాహ్మణ కొత్త పెల్లికి చెందిన జెల్ల వెంకటయ్యఇసుక ట్రాక్టర్ల యజమానుల వద్ద నుండిడాక్టర్ కు 200 చొప్పున వసూలు చేస్తూ రాత్రి పగలు నడపడంతోవ్యవసాయ భూమిలో వేసినటువంటి నీటిపైపులు ధ్వంసమైపంట భూములుబీడు భూములుగా మారుతున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు.అధికారులువిచారణ జరిపి అక్రమఇసుకరవాణా చేసేట్రాక్టర్ యజమానుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు

## నోటుబుక్కులు పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు యాకేందర్




నెల్లికుదురు జూన్ 27 మేజర్ న్యూస్(సూర్య): మండలంలో నిమునిగలవీడు గ్రామ ఎంపీపీ ఎస్ పాఠశాలలోఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పెనుగొండయాకేందర్ గురువారం సుమారుపదివేల రూపాయల వ్యయంతోనోట్ బుక్కులు,పలకలు,రాతసామాగ్రినిపాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని రవీం దర్ చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు సహకారం అందిస్తున్నారని అన్నారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలుచేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి మృతి

### శోకసముద్రంలో పైడిపల్లి గ్రామం



పరకాల రూరల్ జూన్ 27 మేజర్ న్యూస్: పరకాల మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన కొండి మంజుల వెంకన్న.దంపతుల ఒక గాను ఒక కుమారుడు కొండి రామ్ చరణ్ (బన్నీ) వయస్సు 22 గురువారం ఉదయం తల్లిని ఉపాధి హామీ పని వద్ద ద్విచక్ర వాహనం పై దించి వచ్చి ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులు వేసుకొని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం కొండి రామ్ చరణ్ (బన్నీ) పరకాల పట్టణ కేంద్రం లోని హెచ్ పి పెట్రోల్ బంక్ లో ఉద్యోగం చేసేవాడు. యువకుడు చురు గ్గా మంచిగా అందరితో ఉండేవాడని ఏదో మనసులో మనస్థాపం చెంది బాధతోనే ఉరివేసుకొని మృతి చెందడం జరిగిందని అబ్బాయి తల్లిదం డ్రులకు కూడా ఎలాంటి సమస్యలపై తెలియజేయలేదు అని స్థానికులు వెల్లడించారు. చేతికి అందిన కుమారుడు ఉరివేసుకొని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు మరియు పైడిపల్లి గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# అతివేగం ప్రమాదకరం పేరుకే నా.?

- ఎన్ని ప్రమాదాలు జరిగిన చర్యలు శూన్యం
- చర్యలు తీసుకోవడంలో అధికారులలో అలసత్వం ఎందుకో
- ఒకే రోజు రెండు ఘటనలు
- ఓవర్ లోడ్, అతి వేగంతో ఉప్పల్ గ్రామంలో లారీ బోల్తా
- కమలాపూర్ లో ఓవర్ లోడ్ తో వెళ్తున్న కర్ర ట్రాక్టర్ బోల్తా
- ట్రాక్టర్ పై ఉన్న ఇద్దరికీ స్వల్ప గాయాలు
- అతివేగాన్ని, ఓవర్ లోడ్ నీ నియంత్రించాలనీ గ్రామస్తుల డిమాండ్



కమలాపూర్ జూన్ 27 మేజర్ న్యూస్ : పరకాల నుండి హుజురాబాద్ నాలుగు లైన్ల రహదారిపై తరచూ అతివేగంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలలో అనేక ప్రాణాలు పోగా అతి తక్కువ మంది ప్రమాదాల నుండి గట్టెక్కారు. కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో



బుధవారం అర్ధరాత్రి సమయంలో భూపాలపల్లి నుండి ఉప్పల్ కోల్ డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్న బొగ్గు లారీ ఓవర్ లోడ్, అతివేగం కారణంగా అదుపుతప్పి ఉప్పల్ గ్రామంలో విద్యుత్ స్తంభానికి ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం విరిగిపోగా లారీలో ఉన్న బొగ్గు పక్కనే ఉన్న ఇంట్లోకి బొగ్గు జారి పడింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. లారీ డ్రైవర్ ప్రాణలతో బయటపడ్డాడు. ఇదిలా ఉండగా కమలాపూర్ లో ఓ ట్రాక్టర్ ఓనర్ అధిక లోడుతో కర్రను తీసుకెళ్తుండగా ట్రాక్టర్ వెనకాల ఉండే డబ్బా టైర్ పేలిపోయి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ పై ఉన్న ఇద్దరికీ స్వల్ప గాయాలు అవ్వగా చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతి వేగం ప్రమాదకరం అనేది పేరుకే నా అంటూ చర్చించుకుంటున్నారు. ఒకే రోజులో రెండు ప్రమాదాలు చోటు చేసుకోవడం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి అధిక లోడ్, అతివేగాన్ని నియంత్రించాలని ఆయా గ్రామాల గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట జూన్27(మేజర్ న్యూస్ సూర్య): విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుటుంబ మరియు వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో





వరంగల్ ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి ,వర్ధన్నపేట నియోజకవర్గ కన్వనర్ ముత్తిరెడ్డి కేశవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ అభినవ్

### మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

కాటారం, జూన్ 27, మేజర్ సూర్య న్యూస్: అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ఐటిఐ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటారం ఎస్ఐ అభినవ్ పాల్గొని మాట్లాడుతూ పల్లెలకు కూడా మత్తు పదార్థాలు విస్తరించాయని, కళాశాల విద్యార్థులే కాకుండా పాఠశాల విద్యార్థులు కూడా గంజాయి లాంటి మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు,మాదక ద్రవ్యాలను ఎవరైనా వాడిన, సరఫరా చేసిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థి దశలోనే చట్ట పరమైన కేసులలో ఇరుక్కునట్లయితే భవిష్యత్తులో చాలా కష్టాలు ఉంటాయని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు...పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు



దూరంగా ఉండి బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పేర్కొన్నారు . ప్రభుత్వ వైద్యశాల హెల్త్ సూపర్ వైసర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసికంగా తీవ్ర ప్రభావం చూపుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సమ్మయ్య,సతీష్, షకీల్ ఖాన్, శ్రీధర్, రజిత, సుజాత వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరూ సమిష్టిగా కలిసి పని చేయాలి



### జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేద్దాం

### మీడియా ప్రతినిధు ల పరిచయ కార్యక్రమంలో

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 27 మేజర్ న్యూస్:అందరూ సమిష్టిగా కలిసి పని చేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేద్దామని మీడియా ప్రతినిధు ల పరిచయ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశ హాల్లో మీడియాతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన ఒరవడులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధిపై తన ప్రాధాన్యాలను పాత్రికేయులతో పంచుకున్నారు.ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషి చేస్తానని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామ న్నారు. విద్యా ప్రమాణాలు పెరుగుదలకు పాఠశాలలపై పర్యవేక్షణ పెంచుతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చేపట్టిన పనులు పూర్తయ్యేలా చొరవ చూపుతామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను బలోపేతం చేసి పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తామన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి వైద్యంపై ప్రజలకు నమ్మకం పెంపొందిస్తామని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు ప్రజలు వినియోగించు కునేలా అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాలు మొదలుకొని సర్వజన ఆసుపత్రి వరకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులు ప్రబలకుండా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.వర్షాకాలంలో వరద ప్రభావిత ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి మండలాల వారిగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నామని తెలిపారు. ముంపు ప్రాంతాలను గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.ఈ సందర్భంగా పాత్రికేయులు కలెక్టరేట్ ముందు పాత్రికేయులకు కేటాయించిన స్థలాల్లో ఇండ్లు నిర్మాణానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని, అర్హులైన పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



### జిల్లాను టూరిజం హబ్‌గా ఏర్పాటు చేయడానికి

## ప్రణాళికాలు సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 27 (మేజర్ న్యూస్): జిల్లాను టూరిజం హబ్ గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో జిల్లాలోని పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయుటకుగాను జిల్లా టూరిజం మేనేజింగ్మెంట్ కమిటి ఏర్పాటు చేసి సమీక్ష సమావేశంను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టమ్మ దేవాలయం, రామప్ప దేవాలయం, లక్నవరం, తాడ్వాయిలోని బ్లాక్ బెర్రీ ఇలాండ్, బొగత, మల్లూరు దేవాలయం, కిన్నెరసాని స్టాటింగ్ పాయింట్ ఐన లవ్వాల, ట్రెక్కింగ్ జిల్లాలో ఉన్న తదితర టూరిజం స్థలాలను గుర్తించి, జిల్లాలో ఉన్న టూరిజం స్థలాలను రూట్ మ్యాప్ కమిటి తయారు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో కొత్త ఆలోచనలతో 15 రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డిఓ సత్యా పాల్ రెడ్డి, డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా టూరిజం అధికారి శివాజీ, పిఆర్ ఈఈ అజయ్ కుమార్, ఇరిగేషన్ ఈఈ నారాయణ, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, సూపర్ ఇండెంట్ శివ కుమార్, డిప్యూటీ ఎస్ఓ లక్ష్మినారాయణ, టూరిజం ఏఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వైద్య సేవలను పరిశీలించిన కేంద్ర బృందం

### జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై పరిశీలన

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 27 (మేజర్ న్యూస్) : జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలు అమలుపై పరిశీలనకు గురువారం సెంట్రల్ టీమ్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ పర్విన్ సుల్తానా గురువారం జిల్లాకు చేరుకున్నారు. ములుగు జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం ద్వారా అమలు అవుతున్న జాతీయ కార్యక్రమాలను పరిశీలించేందుకు సెంట్రల్ టీం డాక్టర్ అనురాధ మెడోజు సీనియర్ రీజినల్ డైరెక్టర్, డాక్టర్ పర్వీన్ సుల్తానా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై రెండు రోజులు పరిశీలించేందుకు విచ్చేశారు. వీరికి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవీందర్, డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్ పరిశీలన బృందాని ఆహ్వానించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్లతో పాటుగా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, సాంబయ్య డిపిఎంవో వారితో మొదటగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై చర్చించడం



జరిగింది. జిల్లాలో కీటక జనిత వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగు మొదలగు వ్యాధి నియంత్రణ పై అమలవుతున్న తీరును గూర్చి సవివరంగా పరిశీలన బృందం తెలుసుకోవడం జరిగింది. అనంతరము జిల్లా ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ జగదీశ్వర్ సూపర్డెంట్ ఆసుపత్రిలో అమలు అవుతున్న కార్యక్రమాలు అన్నింటిని వివరించారు.



మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు, ఆసుపత్రిలో నిర్వహించు కాన్పులకు సంబంధించిన వివరాలను, ఆసుపత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రము అందులో లభించు సౌకర్యాలు, ఐసీయూ వార్డ్, బ్లడ్ బ్యాంకు, సైకియాట్రిస్టు అందించు సేవలపై, వివరించడం జరిగింది. పాలియేటు కేర్ ద్వారా అందుతున్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సంబంధించిన సేవలను డాక్టర్ వినయ్ వివరాలు పరిశీలన బృందానికి తెలియజేయడం జరిగింది. ఆస్పత్రిలోని రోగులను పరిశీలించిన బృందము వారు పొందుతున్న



సౌకర్యాలపై అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరము గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలన బృందం సందర్శించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాత శిశు సంరక్షణకు సంబంధించిన సేవలు ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలు గూర్చి సమీక్ష నిర్వహించడం జరిగింది. రికార్డ్స్, రిపోర్టులను కూడా తనిఖీ నిర్వహించడం జరిగింది. అసంక్రమిత వ్యాధులకు సంబంధించి అందిస్తున్న సేవలు గురించి, వైద్యాధికారిని, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. వైద్యాధికారి వైద్య సిబ్బంది చే సమావేశం నిర్వహించడం జరిగింది. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పట్ల అమలవుతున్న తీరును సమీక్షిస్తూ, వాటికి సంబంధించి పలు సూచనలు సలహాలు, వైద్య సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశీలన బృందం వెంట ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, ఆయుష్ వైద్యాధికారి సునీత, మానిటరింగ్ సూపర్వైజర్స్ సంపత్ భాస్కర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకి 25కేజీల రైస్ బ్యాగ్ అందజేసిన సీపీఐ పార్టీ నాయకులు



వర్ధన్నపేట.జూన్27(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని అంగిడి భద్రయ్య మృతి చెందాగా వారి సంవత్సరిక కార్యక్రమంలొ వర్ధన్నపేట సీపీఐ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు వారి కుటుంబానికి సిపిఐ పార్టీ అండదండలు ఉంటాయని భరోసా కల్పించారు.అనంతరం 25కేజీల బియ్యన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బొడ్డు పెల్లి సాయిలు, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కడ మంచి యాదగిరి, గోడిశాల బిక్షపతి, సదానందం లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వికలాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ 144వ జయంతోత్సవం



కురవి,జూన్ 27,మేజర్ న్యూస్ (సూర్య):వికలాంగుల హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రము లో హెలెన్ కిల్లర్ జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాసయ్యద్ ఖాజా మాట్లాడుతూ నమ్మకం, సాహసం ఉంటే కృషి కి ఎల్లలు లేవని సాధ్యం కానిది ఏది లేదని ప్రపంచానికి చాటి చెప్పిన వనిత హెలెన్ కిల్లర్ అని అన్నారు.సాంస్కృతిక కళారూపాల ద్వారా వికలాంగుల ప్రతిభ ను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత హెలెన్ దేనన్నారు.వికలాంగుల కోసం ఆమె చేసిన కృషి అనిర్వచనీయం, అనితరసాధ్యమన్నారు.ఎంతటి విపత్కర పరిస్థితుల్లో కూడా జీవితం పై ఆశని వీడొద్దని వికలాంగుల కు ఆత్మ స్థైర్యం పెంచిన వారి,ఆశయ సాధన కోసం వికలాంగులందరు నిరంతరం ఐక్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ముత్తినేని సీతాం మయ్యా, బత్తిని వెంకన్న ,కె.మల్లికార్జున్ రాంబాబు, శ్రీకాంత్,మణెమ్మ బిక్షపతి, శ్రీనివాస్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



కేసముద్రం, జూన్ 27, మేజర్ న్యూస్ (సూర్య): విద్యుత్ షాక్ తో వాలేరు ప్రకాష్ (41) అనే రైతు మృతి చెందిన సంఘటన మండలం లోని తాళ్లపూస పల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మృతుడు ప్రకాష్ తన వ్యవసాయ భావి వద్ద నారుమడికి నీరు పెట్టే క్రమంలో విద్యుత్ మోటారు స్విచ్ ఆన్ చేయగా నడవలేదు.ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నుండి వచ్చిన సర్వీస్ వైర్ ను సరి చేసే క్రమంలో విద్యుత్ షాక్ గురైన ప్రకాష్ అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడంతో పాటు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య సరోజన, కుమారులు నగేష్, బిస్మంత్ ఉన్నారు. కాగా అప్పటివరకు తమతో కలిసి మెలిసి ఉండిన ప్రకాష్ విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీరుగా విలపిస్తుండగా గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# పంచాయితి కార్యదర్శి రమేష్‌కి న్యాయం చేయాలి

### భూమాఫియా పై చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు కిషన్ నాయక్



కురవి,జూన్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం బలపాల గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ ని విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు మాళోత్ కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కురవి మండల కేంద్రములో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు కిషన్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బలపాల గ్రామంలో 60 ఎకరాల వ్యవసాయ భూమిలో రియల్టర్లు వెంచర్ చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శి అయిన రమేష్ సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారని ఆయన అన్నారు.సదరు విషయాన్ని ఖాతరు చేయని అధికార యంత్రాంగం తమ వాటా తాము తీసుకొని, బలపాల గ్రామంలో వ్యవసాయ భూమిలో 60 ఎకరాల వెంచర్ కి అనుమతులు ఇవ్వటం జరిగిందని ఆయన అన్నారు.ఇంతలోనే విషయం బయటకు పొక్కడంతో ఇళ్ళ ప్లాట్లకు నెంబర్లను ఎలా కేటాయించారంటూ, సంబంధించిన పంచాయతీ కార్యదర్శి పై వేటు వేసి చల్లగా జారుకున్నారని అన్నారు.వెంచర్లు వేసే సమయంలో పంచాయతీ కార్యదర్శి, సంబంధించిన అధికారులు, ఎమ్మార్వో,డిపిఓ, డిఎల్పిఓ, ఎంపీడీవో, మహబూబాబాద్ సబ్ రిజిస్టార్ లకు ఎంపీ ఓ ద్వారా సమాచారం ఇచ్చిన ఇదే అధికారులు, వెంచర్ కి పర్మిషన్ ఇచ్చి, గ్రామపంచాయతీ ద్వారా తీర్మానం తీసుకొని బలపాల వెంచర్ లో కడుతున్న ఇళ్లకు హౌస్ నెంబర్ కేటాయించాలని కార్యదర్శి కి ఆదేశాలను జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శి రమేష్ ని విధుల నుంచి తొలగించి 18 నెలలు అవుతున్నా సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా మరల విధుల్లోకి తీసుకుంటామని చెబుతూనే రేపు మాపు అంటూ దాటవేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని అవినీతికి పాల్పడ్డ, డిపిఓ, డి ఎల్ పి ఓ, ఎంపీడీవో, ఎంపీ ఓ లపై సమగ్ర విచారణ జరిపి, పంచాయతీ కార్యదర్శి రమేష్ ని విధుల్లోకి తీసుకోవాల న్నారు. రెవెన్యూ అధికారులు బలపాల లో ప్రభుత్వ భూమి, చెరువు, గుట్టలను ఆక్రమించుకుంటున్న, భూమాపియా పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు ప్రభుత్వానికి తెలియపరిచారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం కురవి మండల అధ్యక్షులు బానోత్ దేవానాయక్, ముని, గుగులోత్ హిమ్లా నాయక్, వెంకన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు



చెన్నారావుపేట జూన్ 27 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహించారు. గురువారం మండలంలోని లింగాపురం, జల్లి, ఉప్పరపల్లి, పాపయ్యపేట, భోజేర్వు గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద 15వ విడత సామాజిక తనిఖీ గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులపై కూలీలు, గ్రామస్తులతో చర్చించారు. ఉపాధి హామీ పనులలో అవినీతి, అక్రమాలు జరిగినట్లయితే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే ఉపాధి హామీ కూలి డబ్బులను ఇప్పించాలని గ్రామాలలోని కూలీలు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ అరుణ, ఉపాధి హామీ ఈసీ కిషోర్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు మనోహర్, సత్యనారాయణ సింగ్, ఉపాధి హామీ సామాజిక తనిఖీ ఎస్ఆర్పి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, మహేష్, షకీల్ అహ్మద్, అశోక్, స్వరాజ్యం, పంచాయతీ కార్యదర్శులు రమేష్, సురేష్, రమేష్, తిరుపతి, శ్రీలత, గ్రామస్తులు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



## విధులకు గైర్హాజరు కాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తికి తోడ్పడాలి

### కేటీకే 8 ఇంక్ లైన్ లో గైర్హాజర్ ఉద్యోగులకు కౌన్సిలింగ్

గణపురం జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య:సింగరేణి ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తికి తోడ్పడాలని అధికారులు కోరారు. మండలంలోని బస్వరాజుపల్లి లోని సింగరేణి 8 ఇంక్ లైన్ లో గురువారం విధులకు గైర్హాజర్ అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ విధులను సక్రమంగా హాజరైతే కుటుంబానికి ఆర్థికంగా దోహద పడు తుందని, అదేవిధంగా సంస్థ లాభాల బాటలో ముందుకు వెళుతుందని తెలిపారు.విధులకు గైర్హాజరు కావడం వల్ల ఉద్యోగం నుండి డిస్మిస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులు గైర్హాజరు కాకుండా విధులకు హాజరైతే సంస్థ రక్షణతో కూడిన ఉత్పత్తితో ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లు భానుప్రసాద్, రాంబాబు, సంక్షేమ అధికారి సాయికృష్ణ, పిట్ సెకరేటరీలు శంకర్, రాజేష్, పిఎ కిరణ్ తదితరు పాల్గొన్నారు.

# వేలంపాటకు ఆహ్వానం...

### పాత వాహనాల విడిభాగాల వేలం

### పారదర్శకంగా ఆశావాహుళ సమక్షంలో వేలం నిర్వహిస్తాం

### జిల్లా ఎస్ పి డా. శబరీష్



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 27 (మేజర్ న్యూస్): జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన నిరుపయోగంగా ఉన్న వాహనాల పాత బ్యాటరీలు, టైర్లు, వాహనాల విడిభాగాలు తదితర ఇతర వస్తువులను వేలం వేస్తామని జిల్లా ఎస్పీ డా.శబరీష్ తెలియజేశారు. వాటిని కొనుగోలు చేయుటకు ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆధార్ కార్డుతో ఈ నెల 28 న ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు హాజరు కావాల్సిందిగా పేర్కొన్నారు. కమిటీకి చైర్మన్ గా జిల్లా అదనపు ఎస్పీ సదానందం వ్యవహరించనుండగా, నోడల్ అధికారిగా రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ మోటార్ ట్రాన్స్పోర్టు అధికారిగా సంతోష్ సభ్యులుగా రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ సతీష్, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వ్యవహరించనున్నారు. సందేహాలు నివృత్తికై నోడల్ అధికారి మొబైల్ నెంబర్ 8712670107 కు కాల్ చేయవలసిందిగా ఎస్పీ శబరిష్ ఒక ప్రకటనలో కోరారు

# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 27, మేజర్ న్యూస్: వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక పర్యటన నేపథ్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి నేరుగా హెలికాప్టర్ ద్వారా వరంగల్ టెక్స్టైల్ పార్కు కు చేరుకుంటారని తెలిపారు. టెక్స్టైల్ పార్కులో ఫోటో ఎగ్జిబిషన్ ను సీఎం పరిశీలిస్తారని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్టైల్ పార్కు సందర్శన అనంతరం పూర్వ సెంట్రల్ జైల్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పరిశీలిస్తారని అన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులపై అధికారులతో సీఎం సమీక్షిస్తారని తెలిపారు. అనంతరం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ కు చేరుకొని అభివృద్ధిపై మంత్రులు, ప్రజా ప్రతినిధు లు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్షిస్తారని పేర్కొన్నారు. హైదరా బాద్ తర్వాత పెద్ద నగరమైన వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దీనికి ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్మార్ట్ సిటీగా, అదేవిధంగా ఇండస్ట్రియల్ కారిడార్ గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నా రు. మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలి పారు. అన్ని రంగాలలో వరంగల్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కూడా పరిధిలోని ఇతర జిల్లాల ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి కోరిన వెంటనే ముందుగా వరంగల్లో సమావేశాన్ని నిర్వహించేందుకు



ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారని అన్నారు. వరంగల్ ఫైనల్ మాస్టర్ ప్లాన్ ను ముఖ్య మంత్రితో చర్చిస్తామన్నారు. మాస్టర్ ప్లాన్ తో జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. హనుమకొండ కలెక్టరేట్లో నిర్వహించే సమావేశంలో ఎజెండాలోని అంశాలను సమగ్రంగా చర్చిస్తారని పేర్కొన్నారు. వరంగల్ మాస్టర్ ప్లాన్ పై మొదటి అంశంగా చర్చించనున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ పథకం నిధులతో నగరంలో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం, అదేవిధంగా అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణం చేపట్టెందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తికి చర్యలు చేపట్టే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా శక్తి రుణాలను ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, దశల వారిగా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మామునూరు ఎయిర్పోర్ట్, కాళోజీ కళాక్షేత్రంపై కూడా చర్చించే అంశాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మించాలి

## కేటీపిపి సీఈ వినతిపత్రం అందజేసిన విద్యుత్ ఉద్యోగులు

గణపురం జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ జెన్ కో ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మించాలని మండలంలోని చెల్పూర్ శివారులోని కేటిపిపి విద్యుత్ ఉద్యోగులు గురువారం చీఫ్ ఇంజనీర్ సిద్దయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. కేటిపిపి టిజిపీఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులంతా ఏకమై పెద్ద ఎత్తున ప్లాంట్ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రామగుండం ఆర్టిఎస్ బీ టీఎస్ జెన్ కో కు చెందిన స్థలంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తుందని.. దీన్ని టీఎస్ పిఈ జెఏసి ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆర్టిఎస్ బి స్థానంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టినచో నిరుద్యోగ




యువకులకు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ పిఈ జెఏసి నాయకులు, ఇంజనీర్లు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం


మరిపెడ,జూన్ 27,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడ లో అతిథి అధ్యాపకుల నియమాకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. కవిత గురువారం ప్రకటలో తెలిపారు.

ఖాళీల వివరాలు తెలుగు-1, ఇంగ్లీష్ -1, అర్థశాస్త్రం-1, వాణిజ్యశాస్త్రం -2, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ -1 పై సబ్జెక్టులో సంబంధిత పీజీలో 55 శాతం ఓసి, బిసిలకు, 50 శాతం ఎస్సీ, ఎస్టి లకు మార్కులు కలిగి ఉండాలి. నీట్/సెట్/స్లేట్, పిహెచ్ డి మరియు బోధన అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తును జులై 2 మంగళవారం సాయంత్రం 4: 30 గంటల వరకు కళాశాలలో సమర్పించాలని కోరారు. జులై 8వతేదీన 10.30 గంటలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ (నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల) లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

# జల్లి తండాలో వెలగని వీధిలైట్లు...!

## రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్న తండావాసులు

## వెంటనే నూతన వీధిలైట్లను అమర్చాలి



చెన్నారావుపేట జూన్ 27 (సూర్య మేజర్ న్యూస్): వీధి దీపాలు వెలగకపోవ డంతో మండలంలోని జల్లి తండా వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. జల్లి గ్రామ శివారు జల్లి తండాలో ఉన్న విద్యు త్ స్తంభాలకు గత 20 రోజులుగా వీధిలైట్లు వెలగ డం లేదు. దీంతో రాత్రి వేళలో అంధకారంగా ఉంటుందని బయటకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తండావా సులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి, సంబంధిత అధికారులకు ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వీధి దీపాలు వెలిగే విధంగా తగిన చర్యలు చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.



వీధి దీపాలు వెలగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం కొర్ర మోహన్, జల్లి తండ. వీధి దీపాలు వెలగక రాత్రి వేళలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. తండా మొత్తం గత 20 రోజులుగా రాత్రి వేళలో చీకటిమయంగా ఉంటుంది. గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ కు వీధిదీపాలు వెలగడం లేదని ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. వెంటనే విద్యుత్ స్తంభాలకు నూతన వీధిలైట్లను ఏర్పాటు చేసి తండాలో అంధకారం లేకుండా చూడాలి.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత




కమలాపూర్ జూన్ 27 మేజర్ న్యూస్ : కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో సర్వే నెంబర్ 23 లో గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఇంటిని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఉప్పల్ గ్రామానికి చెందిన షరీఫుద్దీన్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటిని నిర్మించాడు. ఈ అక్రమ నిర్మాణం పై కొందరు గ్రామస్తులు గ్రామపంచాయతీ లో ఫిర్యాదు చేయ గా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ విచారణ జరిపి నిర్మాణం చేసినటువంటి ఇల్లు ప్రభుత్వ స్థలంలోనే ఉందని, షరీఫుద్దీన్ అనే వ్యక్తి ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేస్తున్నాడని నిర్ధారించి అక్రమ కట్టడాన్ని గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో కూల్చి వేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఎవరూ కూడా ఇండ్ల నిర్మాణం చేపట్టవద్దని అన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూము లను వ్యక్తిగత అవసరాల కోసం ఎవరు కూడా వినియోగించుకోవద్దని, ఎవరైనా అలా వినియోగించుకున్న లేక ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేయాలని గ్రామస్తులను కోరారు.





## ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

### మంత్రులు కొండా సురేఖ, సీతక్క

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 27, మేజర్ న్యూస్: అన్ని రంగాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రులు కొండా సురేఖ, సీతక్క లు అన్నారు.శనివారం సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో గురువారం మంత్రులు కొండా సురేఖ, సీతక్క హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి , మేయర్ గుండు సుధారాణి లతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డికి నివేదించనున్న పలు అంశాలపై చర్చించారు. స్మార్ట్ సిటి ప్రాజెక్ట్, భూగర్భ డ్రైనేజి , రింగ్ రోడ్డు, మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ తదితర అంశాల పై ప్రజా ప్రతినిధులు, అధికారులతో మంత్రులు చర్చించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్ ను జాగ్రత్తగా పర్యవేక్షించడంతో పాటు ఎలాంటి లోటు పాట్లు తలెత్త కుండా పకడ్బందీగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు సత్య శారదా , ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే , పలువురు అధికారులు పాల్గొన్నారు.



## రామప్పలోఇంటర్ ప్రిటేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ దివాకర టిఎస్



**-ఇంటర్ ప్రిటేషన్ సెంటర్ పనులలోవేగంపెంచాలి**

**-రూ 61.99 కోట్ల రూపాయలతో ఫుడ్ కోర్ట్ పనులు**

**-ప్రసాద్ స్కీంలో భా గంగామంజూరైన ఇంటర్ ప్రిటేషన్ సెంటర్ పనులలో వేగం పెంచాలి**

వెంకటాపూర్(రామప్ప) జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య : ములుగుజిల్లా వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామలోని రామప్పకు ప్రసాద్ స్కీం లో మంజూరు ఐన ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ నిర్మాణ పనులను, రాపప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, మెయిన్ కెనాల్, రిజర్వాయర్, బండ్ లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. రామప్ప దేవాలయం తూర్పు ద్వారం ఎదురుగా 10 ఎకరాల స్థల విస్తీర్ణం లో 61.99 కోట్ల రూపాయలతో గ్లాస్ వర్క్ కూడిన ఫుడ్ కోర్ట్ అలంకారాలతో కూడిన సావనీర్ స్టాల్స్ (9 స్టాల్స్) టాయిలెట్ బ్లాక్ - 2, సెక్యూరిటీ క్యాబిన్ - 2, కాంపౌండ్ వాల్ అలంకార గేట్లు పరికరాలతో ఫౌంటెన్ నిర్మాణం, అలంకారంతో వంపు (కాకతీయ శైలి) సంప్ నిర్మాణం పనులలో వేగం పెంచాలని సంబంధిత టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ రామప్ప సరస్సును సందర్శించి, నీటి నిల్వ సామర్థ్యం ఆయకట్టు తదితర అంశాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరస్సు మత్తడి పరిశీలించి వరదల నేపద్యం లో అధిక వరదలను ఎలా నియంత్రణ అనే అంశాలను పరిగణనలోకి తీసుకొని వాటి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బండ్ వైండింగ్, సుందరీకరణ పనులను ప్రారంభించాలని ఇర్రిగేషన్ అధికారులను ఆదేశించారు. బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను వెంటనే తొలగించాలని స్థానిక ఎం పి ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, నీటిపారుదల శాఖ డి.ఈ. రవీందర్ రెడ్డి, టూరిజం శాఖ డి ఈ రామకృష్ణ, ఏ ఈ విజయ్, తహసిల్దార్ సదానందం, ఎం పి డి ఓ రాజు, ఎం పి ఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య :ప్రతి సోమవారం అన్ని తహసిల్దార్ కార్యాలయాలల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు మినీ సమావేశపు హాలులో ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహణ, ధరణి, మీ సేవా దరఖాస్తులు, ఎఫ్ లైన్ దరఖాస్తులు సర్వే ప్రక్రియ, భూములకు మార్కెట్ వ్యాల్యూ నిర్దేశించడం తదితర అంశాలపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రిజిస్ట్రేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భూ సమస్యలకు ధరణిలో ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అవగాహన కల్పించడానికి హెల్ప్ డెస్క్ లో సహాయకులను కేటాయించాలని సూచించారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా, ప్రజావాణి హెల్ప్ డెస్క్ ల్లో దరఖాస్తులు ఏ విధముగా చేయాలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని అట్టి దరఖాస్తులను ఆయా మండలాల్లోనే పరిష్కరించే విధముగా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రజా భవన్ నుండి మన జిల్లాకు సిఫారసు చేసిన దరఖాస్తులు 135 ఉన్నాయని దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టి పోర్టల్ అప్ లోడ్ చేయాలని సూచించారు. సమస్య పరిష్కారంపై తప్పనిసరిగా దరఖాస్తుదానికి లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మండలాల వారిగా ధరణి, మీ సేవా దరఖాస్తులు పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ రెండు రోజుల్లో దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సక్సేషన్ కొరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి నోటీసులు జారీ చేయాలని, అభ్యంతరాలు రాకుంటే సక్సేషన్ చేయాలని, అట్టి నోటీస్ తహసీల్దార్, పంచాయతి కార్యాలయంలో ప్రదర్శింపచేయాలని ఆయన తెలిపారు. భూ సర్వే కొరకు వచ్చిన ఎఫ్ లైన్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ ఎడి ని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు భూములకు మార్కెట్ ధర నిర్ణయించాల్సి ఉన్నందున తహసిల్దారులు మార్కెట్ నిర్దేశిస్తూ జిల్లా కమిటీకి సిఫారసు చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ ఏడి దేవరాజ్, సబ్ రిజిస్ట్రార్ రంజిత్, ఆర్డిఓ మంగిలాల్, అన్ని మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





# ఇసుక రవాణాలో.. ఇష్టారాజ్యం!

### ఐదు లారీలను పట్టుకున్న పోలీసులు

### వెంకటాపురం ఇసుక క్వారీ నుంచి

### ఓవర్లోడ్తో వెళ్తున్న లారీలు, టిప్పర్లు

### దెబ్బ తింటున్న రోడ్లు

### దృష్టి పెట్టని ఆర్టీఏ, రెవెన్యూ, పోలీసుశాఖలు



వెంకటాపురం నూగూరు జూన్ 27 సూర్య మేజర్ న్యూస్: పగలూ రాత్రి అనే తేడాలే దు.నిబంధనలు అంతకన్నా పట్టువు.పరిమితికి మించి లోడ్తో రోడ్లపై పరుగులు పెట్టడమే పరమావధిగా. సాగుతోంది ఇసుక అక్రమ దం దా. లారీలు, టిప్పర్లలో ఓవర్ లోడ్తో రవాణాకు చేస్తున్న ఇసుక మాఫియా. వెంకటాపురంలోని ఇసుక క్వారీల నుంచి ఇసుక తరలిస్తున్న వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇసుక లారీలు, టిప్పర్లు ఓవర్లోడ్తో ఇష్టరాజ్యంగా ప్రయాణిస్తున్నాయి. రాత్రివేళ ఇసుక వాహ నాలు రవాణా చేయకూడదన్న



నిబంధన ఉన్నా రాత్రి 10 గంటల వరకు ఇసుక టిప్పర్లు, లారీలు ప్ర యాణిస్తున్నాయి. ఓవర్లోడ్తో వెళ్తున్న ఇసుక టిప్పర్లు, లారీల వల్ల రహదా రులు చిద్రం అమవుతున్నాయి. ఓవర్లో డ్తో వెళ్తున్న ఇసుక వాహనాలను అధికా రులు అడ్డుకోలేకపోతున్నారు. క్వారీల నుం చి నిర్దిష్టమైన లెక్కప్రకారం ఇసుక తర లింపు జరగాల్సి ఉన్న ఓవర్లోడ్తో ఇసుక రవాణా కొనసాగుతోంది. నిబంధనల ప్రకారం వాహనాల్లో ఇసుక నింపడంతోపాటు వేబ్రిడ్జిలలో కొలతలు చూడాల్సి ఉన్న ఈ నిబంధనలేవి అమలు జరగడం లేదు. క్వారీల నుంచి అడ్డగోలుగా ఓవర్లోడ్తో ఇసుక వాహనాలు ఇసుక రవాణా చేపడుతున్నాయి. వెంకటాపురం మీదుగా ఇసుక వాహనాలు హైదరాబాద్, వరంగల్ ఇసుక రవాణా జరుగుతోంది. ఓవర్ లోడ్ వాహనాలను , రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు అడ్డుకోలేక పోతున్నారు. ఓవర్లోడ్ వాహ నాల వల్ల రోడ్లు తీవ్రంగా దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడు తున్నాయని కోట్లాది రూపాయల విలువైన ఆర్అండ్బీ రోడ్లు దెబ్బతింటున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఓవర్లోడ్ ఇసుక వాహనాలను నియం త్రించాలని తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధిహామీ కూలీల డబ్బుల జాడేది?



### నెలలు గడుస్తున్నా కూలీల ఖాతాలో పడని డబ్బులు

### పట్టించుకోని అధికారులు

### జిల్లా కలెక్టర్ చొరవతీసుకొని మాకు సహకరించండి కూలీల విన్నపం

మల్హార్, జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: నెలలు గడుస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీల డబ్బులు ఖాతాలో పడడం లేదని మల్హార్ మండలకూలీలు మండిపడుతున్నారు. జోరు ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు తీవ్ర ఎండలు సైతం లెక్కచేయకుండా ఉపాధి హామీ పనులు చేస్తే.. తమ కూలీలు అందించడంలో అధికారులు విఫలమవడం పట్ల కూలీలు అగ్రహవేశానికి లోనవుతున్నారు. పొలం పనులు సేను పనులు సైతం పక్కకు పెట్టి ఉపాధి పనులు చేస్తే పూట గాడుస్తుందని పనులకు వెలితే తమ ఖాతా లో డబ్బులు వేయకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆక్షేపిస్తున్నారు. అట్టడుగు వర్గాలను అభివృద్ధి పరిచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకువస్తే మండల స్థాయి జిల్లా స్థాయి అధికారులకు ఆ చట్టాలు ఏమి వర్తించినట్లుగా కనిపించడం విడ్డూరని తలపిస్తుంటున్నట్లు వాళ్లు పేర్కొంటున్నారు. ఏదేమైనా తాము చేసిన ఉపాధి హామీ కూలీ డబ్బులు



త్వరితగతిన ఇప్పించాలని జిల్లా స్థాయి అధికారి కలెక్టర్ చెరువుతో తమ కూలీ డబ్బులు అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. లేనియెడల మండల, జిల్లా స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.



## అంగన్వాడీల ఆధునికరణకు ప్రభుత్వ దృష్టి

### అదనపు కలెక్టర్ పి శ్రీజ

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 27 (మేజర్ న్యూస్): జిల్లాలోని అంగన్వాడి కేంద్రాల ఆధునీకరణకు ప్రభుత్వం దృష్టి సారించిందని, ఇందుకోసం నిధులు కేటాయించిందని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీజ జిల్లా సంక్షేమాదికారి కార్యాలయంలో సిడిపిఒ లకు, సూపర్వైజర్ల తో సమావేశమై అంగన్వాడీ ఆధునీకరణ, త్రాగునీరు, టాయిలెట్స్ నిర్మాణంకి సంబంధించి ఎక్కడెక్కడ అవసరం ఉన్నది వాటిని గుర్తించి రిపోర్ట్ తయారు చేసి ఇవ్వవలసినదిగా ఆదేశించారు. ప్రభుత్వం నిధులను సమకూర్చినదని అత్యవసరంగా రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో 10 అంగన్వాడీ కేంద్రాలు ఆధునీకరణకు, 100 కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం, 200 టాయిలెట్స్ నిర్మాణంకి మంజూరయ్యాయి. అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాం డ్రెస్సెస్ కుట్టించుటకు మహిళా స్వయం సహాయక కేంద్రాలను గుర్తించి కుట్టిస్తున్నమన్నారు. మొత్తం 3సం.నుండి 5 సం.3196 పిల్లలు కాగా వారిలో బాలురు 1642 మందికి, బాలికలకు 1554 యూనిఫాం కుట్టించి అందిస్తున్నామని చెప్పారు. ఈ రివ్యూ మీటింగ్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనిన, సిడిపిఓ స్వాతి, శిరీష, మల్లీశ్వరి, హేమలత, ముతమ్మ, 4 ప్రాజెక్టుల సూపర్వైజర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



కేసముద్రం,జూన్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన కాటి వీరయ్య ఇటీవల మృతి చెందగా గురువారం గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మృతుని కుటుంబానికి 100 కిలోల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ బాధ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలు అయినా ముందుండి సొంత కుటుంబం లెక్క ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నలమాస సందీప్, ఉపాధ్యక్షుడు ఎండీ.షరీఫ్, ప్రధాన కార్యదర్శి బొల్ల హరీష్,సహాయక కార్యదర్శి గందసిరి మల్లేష్, డైరెక్టర్స్ మధురకోల నరేష్, గడ్డి సంతోష్, కోతి సాయిరాం, దొమ్మటి శ్రీకాంత్,గంధసిరి రామ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ పంటలపై రైతులకు అవగాహన సదస్సు




కేసముద్రం, జూన్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కల్వల గ్రామ పంచాయతీ నందు గురువారం కె.వి.కె మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.కిషోర్,డాక్టర్ ఈ.రాంబాబు చే ఖరీఫ్ సీజన్ పంటలైన పత్తి, వరి, పసుపు,మిరప ,మొక్కజొన్న,వెదజల్లే పద్ధతి లో వరి, హెచ్ డీ పీ ఎస్ కాటన్, ఆయిల్ ఫామ్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులు పై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ఏఈఓ మేఘన , కార్యదర్శి అరుణ్ జ్యోతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.





# కరకట్ట నిర్మిస్తామని కాంట్రాక్టర్ నిండా ముంచారు

**చిన్నతూండ్ల ఆరేవాగు చెక్ డ్యాం వలన తమ భూములు కోతకు గురవుతున్నాయి**

**కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని కరకట్ట నిర్మాణానికి సహకరించాలి ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి**



మల్హార్, జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చిన్నతూండ్ల శివారులో అరెవాగు పై నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ వలన తమ భూములు కోతకు గురవుతున్నాయనిరైతులు మిరియ్యాల రవీందర్రావు, మిర్యాల రవి, ఆవిర్నేని అచ్యుర్రావు, పులిగంటి బొందయ్య, పులిగంటి బాపు, జంగ చిన్నమల్లమ్మ, ధన్నపునేని రాజేశ్వర్రావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను తెలుపుతు చెక్ డ్యామ్ నిర్మాణంను తాము ముందుగా అడ్డుకున్నామని తమకు సదురు కాంట్రాక్టర్ రైతులకు ఇబ్బంది జరగకుండా కరకట్ట నిర్మాణం చేపడతానని మాయ మాటలు చెప్పి అసంపూర్తిగ చెక్ డ్యామ్ నిర్మాణం పూసి చేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. చెక్ డ్యామ్ వల్ల గత ఏడాది ఉధృతమైనవరద వల్ల పొలాల మీదగా వరద పోయి పొలాల్లో ఇసుక మేటలు వేశాయని దీంతో లక్షలు ఖర్చు చేసి భూములను సాగులోకి తీసుకొని వచ్చామని రైతులు తెలుపుతున్నారు. గతంలో కొంత వాగు వెంట మట్టి పోసిన అది కాస్త వరదలకు కొట్టుకొని పోయిందని రైతులు మండిపడుతున్నారు ఈ ఏడాది భారీ వర్షాలు కురిస్తే భారీ వరదలతో తమ భూములు చెక్ డ్యామ్ వల్ల కోతకు గురవుతాయని ఆవేదన చెందుతున్నారు. ఇదే విషయం అధికారులు, కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు చెప్పిన పెడచెవిన పెట్టి ఏవరు పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి కరకట్ట నిర్మాణం చేపట్టేలా చూడాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. తమను ఇబ్బందులకు గురిచేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ ఘాతంతో నాలుగు జెర్సీ ఆవులు ఒక ఎద్దు మృతి

**5 లక్షలు నష్టపోయిన రైతు మధుసూదన్**



మల్హార్,జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: మల్హార్ మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంట పొలాల్లో కొండంపేట గ్రామానికి చెందిన తెప్పల మధుసూదన్ కి చెందిన నాలుగు జెర్సీ ఆవులు, ఒక ఎద్దు మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తెగి పశువులపై పడిపోవడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. పశువుల విలువ రూ. 5 లక్షల వరకు ఉంటుందని తమను ప్రభుత్వమే ఆదుకోవాలని తెప్పల మధుసూదన్ కోరాడు.





## జిల్లా చెందిన క్రీడాకారుడు అంతర్జాతీయ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపిక

**క్రీడాకారుడుని అభినందించిన కలెక్టర్ దివాకర టిఎస్**

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 27 (మేజర్ న్యూస్) : అంతర్జాతీయ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ కు ములుగు జిల్లాకు చెందిన క్రీడాకారుడు బొమ్మరాజు శివాజీ ఎంపికయ్యారు. గురువారం కలెక్టర్ ఆఫీస్ లో ములుగు జిల్లాకు చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారుడు ఇండియన్ టీం కి ఎంపికైన బొమ్మరాజు శివాజీ కలెక్టర్ సన్మానం చేయడం జరిగినది. జిల్లా క్రీడల అధికారి తులా రవి కూడా శివాజీని అభినందించడం జరిగినది. కోచ్ పర్వతాల కుమారస్వామి కలెక్టర్ తో ములుగు జిల్లా నియమించినంక మొదటిసారిగా అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక అవడం జరిగిందని, ఈ క్రీడాకారుడు జోర్డాన్ దేశం అమన్ లో జరగబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లో పాల్గొనడం జరుగుతుందని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు.

## సోమవారం నుండి భూ సమస్యలపై ప్రజావాణి

**తహసిల్దార్ మురళీధర్ రావు**



గణపురం జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోనిభూ సంబంధిత సమస్యల పరిష్కా రం కోసం ప్రతి సోమవారం గణపురం తహసిల్దార్ కార్యాలయం లో వచ్చే సోమవారం నుండి ఉదయం 10:30 గంటలకి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించడం జరిగిందని గణపురం తహసిల్దార్ మురళీధర్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు కలెక్టర్ ఆదేశాలతో వచ్చే సోమవారం నుండి ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయం తో పాటు తహసిల్దార్ కార్యాలయం లో కూడా ప్రజావాణి నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు మండల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.

## అధిక ధర ముద్రించి విక్రయిస్తున్న ఔషద కంపెనీ పై క్రిమినల్ కేసు నమోదు

స్టేషన్ ఘనపూర్, జూన్ 27,మేజర్ న్యూస్(సూర్య): ఔషధ నియంత్రణ శాఖ వరంగల్ సహాయ సంచాలకులు డాక్టర్ రాజ్య లక్ష్మి పర్యవేక్షణలో ఔషద తనిఖీ అధికారి జనగామ జిల్లా ఏ. బాలకృష్ణ అలాగే భూపాలపల్లి ఔషద తనిఖీ అధికారి పి. పావని స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఒక మెడికల్ షాపులో గురువారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు.అందులో భాగంగా హిమాచల్ ప్రదేశ్ కు చెందిన కోర్బాక్స్ ఫార్మాసల్స్ అనే కంపెనీ ఇట్రగ్రిల్ 200 క్యాప్సల్స్ ను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా ముద్రించి మార్కెటింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. సదరు కంపెనీ పై ఔషద ధరల నియంత్రణ చట్టం 2013 పారా 14(1), 14(2) ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి ఇట్రగ్రిల్ 200 మందులను సీజ్ చేయడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం 1 క్యాప్సల్ 24 రూపాయలు ఉండగా ఈ కంపెనీ 29 రూపాయలు ముద్రించి మార్కెటింగ్ చేస్తుంది.కావున ఈ కేసును అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ జనగామలో సమర్పించడం జరిగిందని వారు తెలిపారు.